

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 20 డిసెంబర్ 2023

## సింగూర్ గురుకుల పాఠశాలలో ఎన్సిసి యూనిట్ ప్రారంభం

–డి.అంజయ్య మండల విద్యాధికారి




వివరాలు 4లో

ప్రజాస్వామ్య పాలనకే...

## ప్రజల పట్టం..!

–విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



వివరాలు 5లో

## దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలి

అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్



వివరాలు 8లో

# అనుమతులు లేకుండా...
# ఎలా ఏర్పాటు చేస్తారు..?

- నూతన క్రషర్లపై నీటిపారుదల ఏ,ఈ ఆగ్రహం..!
- కుంటల ధ్వంసం పై చర్యలు ఉంటాయి..!
- క్రషర్ల ఏర్పాటు పనులను వెంటనే ఆపాలి..! ఉన్నతాధికారులకు నివేదిస్తాం..!

**: నీటిపారుదల ఏఈ దిలీప్**



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండల పరిధి లక్డారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రషర్ల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా కుంటల ధ్వంసానికి పాల్పడుతున్నారని నీటిపారుదల ఏఈ దిలీప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న క్రషర్లను వెంటనే పనులు ఆపివేయాలని ఉన్నతాధికారుల విచారణ అనంతరం యధావిధిగా పనులను సాగించుకోవచ్చని ప్రస్తుతానికి పనులను ఆపేయాల్సిందేనని హెచ్చరించారు.లక్డారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పి.ఎం.ఆర్ మైన్స్, మరియు ఎస్.ఆర్ మైన్స్ క్రషర్లను కుంటలలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారని గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ ఫిర్యాదు చేయగా విచారణ నిమిత్తం మంగళవారం నీటిపారుదల శాఖ ఏ.ఈ దిలీప్,వర్క్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి లతో కలిసి సంబంధిత స్థలాలను పరిశీలించి పై విధంగా స్పందించారు. తమ శాఖ పరంగా ఎలాంటి అనుమతులు లేవని నీటిపారుదల శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆయా యాజమాన్యాలు కుంటల ధ్వంసానికి పాల్పడుతున్నాయని అన్నారు.ప్రస్తుతం ఉన్నతాధికారుల దృష్టికి సమస్య వెళ్ళినందువల్ల ఉన్నతాధికారుల విచారణ వరకు ఇక్కడ క్రషర్ల ఏర్పాటు పనులను తాత్కాలికంగా నిలిపివేసామని తెలిపారు.

### అధికారులను నిలదీస్తున్నారు..!

చంద్రశేఖర్ గౌడ్ నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు విచారణకు వచ్చినప్పుడు కనీసం మర్యాద ఇవ్వకపోగా క్రషర్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని చంద్రశేఖర్ గౌడ్ ఆరోపించారు.ఇక్కడ కుంటల ధ్వంసం వల్ల రైతుల నష్టపోవడమే కాకుండా భూగర్భ జలాల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణ నిపుణుల సూచనలను ఏ సంస్థ కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు.ఈ రెండు క్రషర్లపై పూర్తి విచారణ చేసే వరకు పనులను సాగనిచ్చేది లేదని తెలిపారు.

## ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధి

### సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ప్రణాళిక బద్ధంగా గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరువు మండలం ఇంద్రేశం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో...

ఇంద్రేశం గ్రామ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ నర్సింలు, డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివారెడ్డి, సీనియర్ నాయకులు బండి శంకర్, మాణిక్ రెడ్డి, దుర్గా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీ అండ్ టీ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

## పి అండ్ టీ కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పి అండ్ టీ కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ ఫిరాసత్ హుస్సేన్ ఉర్ఫ్ నదీమ్ అన్నారు. మంగళవారం డెలిగేషన్ డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ సత్యనారాయణను అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్ఫార్మర్లను రోడ్ మార్జిన్‌లపైన ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదన్నారు. చెట్ల కొమ్మలను కరెంట్ వైర్లకు తాకినవన్నీ తీయగలరు, ఇందులో లైన్మెన్, ఇంజనీర్ చొరవ తీసుకొని తీయగలరని వివరించారు. ఏదైనా కరెంట్ సమస్య వచ్చినప్పుడు లోకల్ లైన్మెన్ తదుపరి విచారించాలి కానీ కస్టమర్లకు సదుపాయం అందించటం లేదన్నారు. కస్టమర్లు ఎల్లప్పుడూ లైట్ బిల్లు కడుతున్నారన్నారు. కావున వారికి ఈ సదుపాయాన్ని అందించాలన్నారు. 6 వ డివిజన్ సి బ్లాక్‌లో ఒక ఆరు నెలల ముందు ట్రాన్స్ఫార్మర్‌ని పెట్టారన్నారు. దానికి ఎటువంటి కనెక్షన్ ఇవ్వలేకపోయారని, కావున అది ఉపయోగములో లేకుండా పోయిందన్నారు. పై సమస్యలు తదుపరి విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అబ్దుల్ హఫీజ్ ఖాన్, కుత్బుద్దిన్, మిస్బాహుద్దిన్, హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని విద్యా బోధన చేయాలి

## లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 19); విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా విద్యాబోధన చేసేందుకు లార్డ్స్ పాఠశాల లు ముందు వరుసలో ఉంటాయని పాఠశాల చైర్మన్ లార్డ్స్ బీరప్ప అన్నారు. మంగళవారం మల్లాపూర్ లార్డ్స్ పాఠశాలను ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా కారణం పై అవగాహన సదస్సులో పేరెంటు ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... పిల్లలు చిచ్చరపిడుగులని మనము ఏది నేర్పితే అదే అనుసరిస్తారని అంటూ అందుకు అనుగుణంగా విద్యాబోధన చేసేందుకు తమ సంస్థ ముందుకు వస్తుందని అన్నారు. లార్డ్స్ విద్యా సంస్థ ల వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాసరెడ్డి, ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యా ప్రామాణిక స్థాయిలో వచ్చే మార్పులకు అనుగుణంగా సృజనాత్మకంగా ఆలోచింపజేసే మార్గంలో పిల్లలను నడిపించాలని మొక్కై వంగనిదే మానై వంగ దు కదా అని సామెత తో ఈ




పసివయసు లో మనం బీజం నాటితే భవిష్యత్తులో వారు ప్రగతి పథంలో పురోగమిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ కొండలరావు, ఇన్చార్జి శేఖర్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు అందరికీ లార్డ్స్ పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే సత్యనారాయణకు శుభాకాంక్షల వెల్లువ

- ఇబ్రహీంపట్నంలో అంకిత్ ఆసుపత్రి అధినేత
- ఉద్యోగంలో వైద్యమే కాదు... ఎమ్మెల్యేగా పేద ప్రజలకు సేవలు
- పేద ప్రజలకు వైద్య సేవలు అమోఘం
- లక్ష్మి డయాగ్నటిక్ సెంటర్. కే కృష్ణారెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19): ఇబ్రహీంపట్నం అంకిత ఆసుపత్రి అధినేత.. మానకొండూరు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను సంతోష్ నగర్ తన నివాసంలో ఇబ్రహీంపట్నం ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడు కే కృష్ణారెడ్డి తో పాటు. ఆర్ఎంపీ డాక్టర్ల రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అనంతరం స్వీట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి. శాలువతో ఘనంగా సన్మానించారు. సుమారు 30 సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ అనురాధ. డాక్టర్ సత్యనారాయణ వీరిద్దరూ వైద్య సేవలు అందించారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే.. క్రియాశీలక రాజకీయాలలో గతంలో తెలుగుదేశం పార్టీ. బిఆర్ఎస్ పార్టీలో ప్రజా సేవలు చేస్తూనే ఉన్నారు. ఉద్యోగంలో వైద్యమే కాదు... రాజకీయాల్లో.శాసనసభకు ఎమ్మెల్యేగా వెళ్లి సేవలు చేయాలని పట్టుదలతో మానకొండూరులో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన ఆదర్శాలను తీసుకొని మిగతా డాక్టర్లంతా ప్రజాసేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్. డాక్టర్ . నందకిషోర్. డాక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చూచి రాత పరీక్షలు విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందిస్తాయి -సీఐ వెంకటేశ్వర్లు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 19చూచి రాత పరీక్షలు విద్యార్థులలో మేదో సంపదను పెంపొందిస్తాయని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోనీ వాసవి ఫంక్షన్ హాల్ లో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల 6,7,8,9,10 తరగతుల విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చూచిరాత పరీక్షలు నిర్వహించారు. అంతకుముందు పూజా కార్యక్రమం నిర్వహించి పరీక్షలను ప్రారంభించారు. పరీక్షల్లో 42 మంది ఇంగ్లీష్, తెలుగు, మీడియం విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఫౌండేషన్ విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించడం



అభినందనీయం అన్నారు. పరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈనెల 28న బహుమతి ప్రధానం చేస్తామని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలిత వెంకటయ్య, హెచ్ ఎం సత్యనారాయణ, ఎస్సై బలరాం ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రవీందర్ సత్యం నరసింహ రంగారావు జగదీష్ యాదగిరి దినేష్ శ్రీనివాసులు సాయి బాబా సతీష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19) ః కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంపై ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.... ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని పంపిస్తున్న గొప్ప ప్రధాని నరేంద్రమోడీ అని, భారతదేశం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీయే ప్రధాని కావాలన్నారు. దేశ ప్రజలంతా నరేంద్రమోడీ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారన్నారు. కేంద్రం పేద ప్రజల కోసం చేపట్టిన పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, శ్రీరాంనగర్, సర్పంచ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించే విధంగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పూర్వపు వీఆర్ఎలు



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19): గత ఐదు నెలల నుండి జీతాలు అందడం లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోళికెరిని వీఆర్ ఏల జేఏసీ జిల్లా చైర్మన్ ఎడ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘము మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వివరిస్తూ.. గతంలో వీఆర్ఏలుగా పనిచేస్తున్న పూర్వపు విఆర్ ఏ లందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రమోషన్ కల్పించడం జరిగిందని, రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, సబార్డినేటర్, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ హెల్పర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ హెల్పర్ లుగా వివిధ శాఖలలో ప్రమోషన్ కల్పించారని వివరించారు. ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఆగస్టు 8 వ తేదీ 2023 నుండి ఇప్పటి వరకు ఎంప్లాయ్ ఐడీలు, వేతనాలు, లేకపోవడం వల్ల చాలామంది వీఆర్ఏలు మన స్థానానికి గురై మరణిస్తున్నారని తెలిపారు. మీరెవరు కూడా భయాందోళనకు గురికావద్దని ఈ నెల ఆఖరిలోపు ఎంప్లాయిడ్ నెంబర్ కచ్చితంగా వస్తాయి వచ్చే నెలలో వేతనాలు జీతాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ జనరల్ నీరటి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి వై భాస్కర్, మంచాల మండలం రికార్డ్ అసిస్టెంట్ నాగరాజు, కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పోలే యాదయ్య, జి.సుధాకర్, పి.రాకేష్, ఎం. రాజ్ కుమార్, శ్రీకాంత్, వెంకటేష్, నరేందర్, నరేష్, కార్తిక్, రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్, జాల శీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19) : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి



**మానవపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై శ్రద్ధ ఉంచాలని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రమణరావు హెచ్చరించారు. మంగళవారం జల్లాపురం, బోరవెల్లి, చండూరు, పల్లెపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ లో పదివేల మొక్కలు పెంచుకునేందుకు నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నందున ఏ మాత్రం నిర్లక్ష్యం చేయరదన్నారు.త్వరితగతిన బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తి చేసి విత్తనాలు వేయాలని అలాగే మొక్కల ఎదుగుదలకు జీవామృతం తయారు చేసుకునేందుకు అందుకు అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా అయిజ పట్టణంను ముస్తాబు చేస్తున్న మున్సిపల్ అధికారులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని వీధి దీపాలను , హైమస్ట్ లైట్లను , విద్యుదీకరణ లో భాగంగా సరిగా పనిచేయని తీసివేసి కొత్త వాటిని మారుస్తూ రాబోయే క్రిస్మస్ పండుగ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు మంచి వాతావరణం కల్పించాలని విద్యుత్ ని పనులు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి ఐజ పట్టణ పరిధిలోని కాలనీలను సుందరీకరణగా మారుస్తూ ప్రజలకు మంచి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పండగ జరిగే రెండు రోజులు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పట్టణమును ఉంచాలని మున్సిపాలిటీ సిబ్బందికి చైర్మన్ చిన్నదేవన్న కమిషనర్ నిత్యానంద్ ఏ ఈ గోపాల్ మేనేజర్ రాజేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు



**మానవపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన కుర్వ మద్దిలేటి మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మద్దిలేటి ఆత్మకి శాంతి చేసుకురాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడు కుర్వ మద్దిలేటికి ఒక కూతురు,ఒక బాబు ఉన్నారు.మృతుడు దివ్యా%శీ%గుడు కావడంతో మండల కేంద్రంలో ఓ చిన్న పాటి కిరాణం షాపు నిర్వహిస్తూ కుటుంబ పోషణ చేసుకుంటున్నాడు.ఎమ్మెల్యే విజేయుడు వెంట స్థానిక నాయకులు దామోదర్ రెడ్డి,హరనాథ్ రెడ్డి,నారాయణరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి గొల్ల వెంకట్రాముడు,నేతాజీ గౌడ్,కాంట్రాక్ట్ నాగన్న,ఆశన్న ,శ్రీను తదితరులు ఉన్నారు.

## వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో షూ పంపిణీ.




**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు వన్ ఫోర్ వన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ షూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో మానసిక ఆనందానికి ఆటలు కూడా అంతే ముఖ్యమని,ముందుగా చదువుల్లో పై స్థాయి సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని,మీరు చదువుచున్న పాఠశాలకు,మీ ఊరికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దాయాల్ మాట్లాడుతూ క్రీడల పరంగా మన దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు క్రీడలలో రాణించాలనే ఉద్దేశ్యంతో ఫుట్ ఫర్ ఆల్ అనే జర్మనీ సంస్థ ఫుట్ బాల్ లను, షూ లను వన్ ఫర్ వన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా అయిజ బాలుర ఉన్నత పాఠశాలకు పంపిణీ చేయడం చాలా ఆనందకరం. ఫుట్ బాల్ ఆటకు ప్రపంచంలోనే పేరు గాంచిన దేశంగా జర్మనీ దేశం విరాజిల్లుతుందని, ప్రపంచంలోనే మేటి ఆటగాళ్ళు జర్మనీలో ఉన్నారని అటువంటి జర్మనీ దేశం మిగతా దేశాలకు ఈ ఆటను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో మన దేశానికి వన్ ఫర్ వన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద యువతకు షూ ఫుట్ బాల్ లను పంపిణీ చేసిందని తెలిపారు. అటువంటి సంస్థకు, వ్యవస్థాపకులకు, అధ్యక్షులు సులామితమ్మ,కార్యదర్శి ఈదన్న, సభ్యులు జయంతుడు మొదలగు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ ఫర్ వన్ సంస్థ సభ్యులు దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్,తిమ్మప్ప,లక్ష్మన్న,రాజేశ్వరెడ్డి, పియిటి పరుశారాం మొదలగువారు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో.ఖోలో పాల్గొన్న ఐజ బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఖో- ఖో లో రాష్ట్రస్థాయి కి బ్రైట్ స్టార్ స్కూల్ విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఖో ఖో, కొమరం భీమ్ అసిఫాబాద్ లో నేటి నుండి శుక్రవారం, రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంట్ నిర్వహించబడును బ్రైట్ స్టార్ హై స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న కిరణ్ విద్యార్థి ఎంపిక పట్ల జెపి ఎ స్టర్ అభినందించారు మండల స్థాయి నుండి (ఉత్త నూర్ ఎన్టీ ఆ ర్ మినీ స్టేడియంలో జరిగిన )జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సెలక్షన్ కం టోర్నమెంట్లో సెలెక్ట్ అయి (ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలు) పాతపాలెంలో నిర్వహించిన జోనల్ లో చక్కటి క్రీడా నే పుణ్యం ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపీ కావడం జరిగింది , ఈ సందర్భంగా ఎస్తేరు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని క్రీడలు ఆడడం వలన శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం, లీడర్షిప్ క్వాలిటీస్, క్రమశిక్షణ , అలవర్చు కుంటారని తెలియజేశారు. పి.దివ్య జ్యోతి క్రీడలను ఉద్దేశించి క్రీడలలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయి, పోటీలలో పాల్గొనడం వల్ల పాఠశాలకు తల్లిదండ్రులకు జన్మనిచ్చిన ఊరికి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలియజేశారు క్రీడాకారుని ఎంపిక కు కృషి చేసిన సుబ్బన్న పి.ఇ.టి ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిన్న దేవన్న





**ఐజ మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న.ఐజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో బుచ్చిబాబు స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మాట్లాడుతూ యువతి యువకులకు ప్రస్తుత కాలంలో ఉరుకుల పరుగుల జీవితంలో విశ్రాంతి లేకుండా వారి యొక్క జీవితాన్ని గడుపుతున్న యువకులకు ఆటలు ఎంతో ఉల్లాసాన్నిస్తాయని ఆటలు ఆడితే శారీరక శ్రమను కలిగించి ఆరోగ్యంగా ఉంచుతాయని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంకు మొదటి బహుమతి ఇచ్చిన దాత మేకల ఈదన్న రెండో బహుమతి దాత తప్పడి సాగర్ మూడో బహుమతి దాత ముక్కిడి ప్రభాకర్, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ నిత్యానందన్ , ఏఈ గోపాల్, మేనేజర్ రాజేష్, గుపాటి యుగేందర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 67వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి తైక్వాండో పోటీలు



**గద్వాల మేజర్ న్యూస్ :** అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికల విభాగంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పి జితేందర్ పిడి, ఎం కృష్ణయ్య కన్వీనర్, కె నరసింహారాజు, కో కన్వీనర్ ల ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి తైక్వాండో పోటీలను పోటీలను జోగులాంబ గద్వాల జిల్లా డి వై ఎస్ ఓ బిఎస్.ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనంలో తైక్వాండో పోటీలు మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న తైక్వాండో క్రీడాకారులు 160 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 21 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటిలకు ఎంపిక అవుతారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి తెలిపారు.

## బిజినేపల్లిలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ గ్రౌండ్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట, జోగలాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్- మహబూబ్ నగర్ జిల్లాల నుంచి రెండు జట్ల చొప్పున బాలుర, బాలికల 10 జట్లు పోటీ పడ్డాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది చొప్పున ఎంపిక చేసి ఉమ్మడి జిల్లా బాలుర, బాలిక జట్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీపడేందుకు ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పీఈటీలు రమేష్, నిరంజన్ యాదవ్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## సింగూర్ గురుకుల పాఠశాలలో ఎన్సిసి యూనిట్ ప్రారంభం

### -డి.అంజయ్య మండల విద్యాధికారి




సదాశివపేట మేజర్ న్యూస్ : పుల్కల్ మండలంలోని సింగూర్ బాలుర గురుకుల పాఠశాలలో ఎన్సిసి యూనిట్ ను మండల విద్యాధికారి డి.అంజయ్య, 33 తెలంగాణా బెటాలియన్ సుబేదార్ శివశంకర్ ప్రారంభించారు. విద్యార్థి దశలో 3సంవత్సరాల ఎన్సిసి శిక్షణ పొంది ఎన్సిసిసి సర్టిఫికెట్ పొందానని,ఆర్మీ శిక్షణ పొంది, ఎన్సిసి అధికారిగా 2003 నుండి 2009 వరకు ఝరాసంఘం పాఠశాలలో విద్యార్థులకు సేవలందించానని,1989లో డిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే అవకాశం పొందానని మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. ఐక్యత- క్రమశిక్షణ మోటోతో ఎన్సిసి ఉందని,దేశానికి సేవలు అందించడానికి ఎన్సిసి విద్యార్థులకు ఉపయోగపడుతుంది, జాతీయ సమైక్యత, క్రమశిక్షణ, ఆయుధాల శిక్షణా, శారీరక దారుఢ్యం ఎన్సిసి వల్ల లభిస్తుందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. 2006 ఎన్సిసి యూనిట్ కావాలని కోరడం జరిగింది, 2023లో ఎన్సిసి యూనిట్ కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందని సుబేదారి శివశంకర్ తెలిపారు. విద్యార్థులు ఎన్సిసి డ్రెస్ వేసుకొని గర్వంగా ఉంటుందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ఈ సంవత్సరం 25 పచ్చే సంవత్సరం 25 మంది విద్యార్థులు ఎంపిక చేసి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ఉదయ్ కిరణ్, ఎన్సిసి కేర్ టేకర్ శ్రీపాద్, ఎన్సిసి అధికారి భవల్దార్ సత్విందర్ సింగ్, సీఆర్పీలు ప్రభాకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటి 13వ వార్డు కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు,అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన నివాసంలో జరిగిన వేడుకల్లో పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సైన్యం ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, నిరుపేద ప్రజలకు ఆర్థిక సహాయాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన నాయకుడికి అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఫోన్లో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్త దానం చేసి మానవత్వం చాటిన పోలీస్‌లు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : అత్యవసర సమయంలో రక్త దానం చేసి పోలీసులు మానవత్వాన్ని చాటారు. వివరాలలోకి వెళితే చిన్నకోడూర్ కానిస్టేబుల్ పరుశరాములు, కుకునూరు పల్లి కానిస్టేబుల్ చంద్రశేఖర్, గౌరారం కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏ ఆర్ కానిస్టేబుల్ శ్రీరామ్ మంగళవారం రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి,లో చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలు, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పాప, ఆర్విఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ కు మొత్తం నలుగురికి మరియు పాపకు అత్యవసరంగా పాజిటివ్ ముగ్గురికి,, బి పాజిటివ్ ఒక్కరికి, బ్లడ్ అత్యవసరము ఉన్నదని ఆసుపత్రి వర్గాల నుండి సమాచారం అందుకున్న కానిస్టేబుళ్లు వెంటనే స్పందించి బ్లడ్ డొనేట్ చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసరం సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ సిబ్బంది 217 యూనిట్ల రక్తం ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

### వైద్య ఖర్చులకు10,000రూపాయల ఆర్థిక సహాయం అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ వైఎస్ఆర్ కాలనీ వాసీ మొహమ్మద్ ముబారక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆపరేషన్ నిమిత్తం చేరడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను పిలిపించి, అధైర్యపడొద్దు నేనున్నా అంటూ వారిని ఓదార్చిన కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి.తన వంతు కర్తవ్యంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లగూర్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీ అరణ్య హాస్పిటల్ అమీన్పూర్ వారి సౌజన్యంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ జిన్నారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా స్తోమత లేని వారికి ఈ హెల్త్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి,అరణ్య హాస్పిటల్ వైద్య సిబ్బంది,ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, మంగపేట నరేందర్, జిన్నారం పంచాయతీ వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల లింగం, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మంద రమేష్, గాండ్ల శ్రీనివాస్, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో రింగ్ రోడ్డు పలు రోడ్ల నిర్మాణం కోసం అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు నూతన రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని రేణుక మాత ఫంక్షన్ హాల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కుమార్తె బర్త్ డే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, ప్రదీప్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ముత్యం రెడ్డి,రామచంద్ర గౌడ్,పంజా మహేందర్, జిట్టి మారుతి, నసిరుద్దీన్, శాల నరేందర్ రవీందర్ రెడ్డి రామావత్ వినోద్,కాకి రాజయ్య,సులేమాన్,సామల మహేష్,మెట్టు వెంకట్,లక్ష్మా గౌడ్, మసుద్ అలీ,మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,,ఆకుల బాలయ్య విప్లవ కుమార్ చింతల స్వామి నరేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పాలనకే... ప్రజల పట్టం..!

## -విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ






బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ ప్రజలు అవినీతి,అరాచక, అక్రమాల బీఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజాస్వామ్య ప్రభుత్వ మైన కాంగ్రెస్ పార్టీ పాలనకే పట్టం కట్టారని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి మండల కేంద్రానికి విచ్చేసిన కవ్వంపల్లి సత్యనారాయణకు మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాల వేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు డప్పు చప్పుల్లతో బాణసంచాలు కాల్చుతూ కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహనికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.సుమారు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు





నిర్భంధమైన జీవనం సాగించారని.బీఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనకు రాష్ట్ర ప్రజలు తమ తీర్పుతో స్వస్తి పలికడం సంతోషకరమన్నారు.ప్రజాస్వామ్య ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి పరిపాలన అధికారం కట్టబెట్టారని ప్రజా తీర్పును శిరసవహించి ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు దోచుకున్నారని.మళ్లీ అలాంటి దుస్థితి తలెత్తకుండా అర్హులైన ప్రజలకు అందిస్తానన్నారు.అక్రమణకు గురైన ప్రభుత్వ భూములపై అధికారులతో చట్టపరమైన విచారణ చేపట్టి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేస్తానని.అక్రమ నిర్మాణాలను తొలగించేల కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలు అమలవుతున్నాయని కొద్ది రోజుల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడానికి ఎళ్లవేళల అందుబాటులో ఉంటానని సూచించారు.మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు ఒగ్గు దామోదర్, ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కవేణి పోచయ్య,బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, మండలాధికార ప్రతినిధి జనాగం శంకర్,నాయకులు మంకాల ప్రవీణ్,శానకొండ శ్రవణ్,మిట్టపల్లి చెన్నారెడ్డి,రొడ్డ మల్లేశం,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగారాజు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,శెట్టి రాజు,జెల్లా ప్రభాకర్,మాజీ సర్పంచులు రావుల నర్సయ్య,చెప్యాల శ్రీనివాస్,కవ్వంపల్లి యువసేన అధ్యక్షుడు కత్తి రమేశ్,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.

### గ్రామ పంచాయతీ కార్మికుల వినతి..

జీవో 51ను రద్దు చేసి కనీసం రూ. 21వేలు వేతనమందించి ఆరోగ్య వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు.సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువేళ్తానని ఎమ్మెల్యే సూచించారు.

### మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే..

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కవ్వంపల్లి సత్యనారాయణకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ బండారి రాములు,అర్చకులు వేద మంత్రాలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రవేశ మెట్ల వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

### క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని స్థానిక మినీ స్టేడియంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజయవంతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# 14వ గిన్నిస్ రికార్డు

## సాధించిన గీతం పూర్వవిద్యార్థిని



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రీ శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రీ శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు 14వ గిన్నిస్ రికార్డు సాధించి చరిత్ర సృష్టించారు. చేతితో తయారు చేసిన 2,700 కాగితం బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పారు.చిన్నపాటి రంగు కాగితాన్ని కూడా కళాత్మకంగా మలచగల నేర్పు శివాలీ కుటుంబానికి వరంగా మారింది. ఏకంగా విశ్వ యవనికపై విజయకేతనం ఎగురవేయడానికి తోడ్పడింది. అదీ ఏదో ఒకటీ.. రెండూ.. కాదు, ఏకంగా 14 గిన్నిస్ రికార్డులు, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులతో పాటు నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులు. హైదరాబాద్లోని ఒకే కుటుంబం ఇన్ని గిన్నిస్లు కలిగి ఉండడం కూడా మరో రికార్డుగా వినుతికెక్కడం విశేషం.ఇంతకు మునుపు, శివాలి కుటుంబం హ్యాండ్ మేడ్ పేపర్తో రూపొందించిన 1,251 విభిన్న బొమ్మలను కొలువుతీర్చి తొలి గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. ఆ తరువాత 7,011 విభిన్న కాగితం పువ్వులను ప్రదర్శించి మలి రికార్డు, 2,111 విభిన్న బొమ్మలు, 3,501 ఆరెగామి వేల్స్, 2,100 ఆరెగామి పెంగ్విన్స్, 6,132 ఆరెగామి సిట్రస్ (నిమ్మ తొన)లు, 6,100 ఆరెగామి వేల్స్, 2,500 ఆరెగామి పెంగ్విన్స్, 1,451 ఆరెగామి మాప్లీలు, 2,200 క్విల్లింగ్ డాల్స్, 9,200 ఆరెగామి ఫిష్, 1,993 ఆరెగామి మాప్లీ లీవ్లను ప్రదర్శనకు ఉంచి ఇప్పటివరకు 13 గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకున్న విషయం విదితమే.

మొత్తం 14 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించారు.





# కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపుకు కృషిచేసిన పార్టీ శ్రేణులు, ప్రజలందరికి కృతజ్ఞతలు

**మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): కల్వకుర్తి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషిచేసిన పార్టీ శ్రేణులు, ప్రజలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఏకపక్ష విధానాలతో విసుగెత్తిన అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి పట్టంగట్టగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా తలొగ్గక శాసనసభ్యులుగా కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించి ఇందిరమ్మ రాజ్యానికి తోడ్పాటునందించినట్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం తనతో పాటు కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కొల్కులపల్లి కాంగ్రెస్ నాయకులు భట్టు అశోక్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి తదితరులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామాలు, తాండాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ శ్రేణులంతా అహర్నిషలు కృషిచేసి ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారెంటీలను వివరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆవశ్యకతను వివరించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రాబోవు పార్లమెంట్, గ్రామపంచాయతి, స్థానిక ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ప్రజలతో కలిసి పార్టీ శ్రేణులంతా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు శాయశక్తులా కృషిచేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు తోడ్పాటునందించిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు శ్రమించిన పార్టీ శ్రేణులందరికి భట్టు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగించి అన్నివర్గాల మన్ననలు పొందడం ఖాయమని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జింకల లక్ష్మయ్య, గుర్రం సంతోష, నాగిల్ల యాదయ్య, వార్డుసభ్యులు యాచారపు రమేష్, ఉడుల జగన్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు ముద్దం కృష్ణగౌడ్, ఏర్పుల రామకృష్ణ, జగన్, దశరథం తదితరులు ఉన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు.



# ఆయుష్మాన్ భారత్‌కు దరఖాస్తు చేసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19) ః కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తుందని జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ తెలిపారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం కేసారం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా 30 మందికి అభ కార్డులు నమోదు చేసి పంపిణీ చేశారు. ఆయుష్మాన్ భారత్‌లో ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోష, సుదర్శన్, బలరాం, బాలకృష్ణ, శ్రీవాణి, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# యాచారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-అభిషేక్ రెడ్డికి. ఉప్పల్ భాస్కర్ కి శాలువాతో సన్మానం -దేవుడు ఆరాధన గొప్పది -ఏసుక్రీస్తు అంటేనే గొప్ప విశ్వాసం -మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి..**



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19) : యాచారం మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్ క్రిస్టఫర్.. వైస్ చైర్మన్ రెవరెన్ కే సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల భాస్కర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్క నరసింహ హాజరయ్యారు. వారికి శాల్వాతో పాస్టర్స్ అందరు కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే యేసుక్రీస్తు. జనానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరువుకునే మతపరమైన పండుగ అని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పేద ప్రజలకు దానధర్మాలు చేయడంలో ఆనందం కలుగుతుందని పాస్టర్స్ తెలియజేశారు. ఏసుక్రీస్తును నమ్ముకున్న వాళ్లు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా దేవుడికి సేవ చేయాలని సూచించారు. డిసెంబర్ 25న క్రిస్మస్ ఎందుకు జరువుకుంటున్నామంటే పసుల పాకలో జన్మించిన యేసు క్రీస్తు. చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రమం ఇచ్చారు. అక్కడే మేరీ జన్మనిచ్చింది. రెండు సంవత్సరాల కిందట డిసెంబర్ 24న అర్ధరాత్రి 12 గంటల తర్వాత జీసస్ జన్మించడంతో.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ జరువుకుంటారని అన్నారు. అందుకని దేవుడు ఒక్కడే. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు చదవాలని చర్చిలో కోరారు. ఈ కార్యక్రమంలో దేవిడ్ రాజు. జీఎం ప్రభాకర్. ఇజ్రాయిల్. ఏ ప్రభాకర్. కే భాస్కర్. జోసెఫ్. ముచ్చర్ల సమేల్. చింతుల్ల సాయిలు. జోగు కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో ఢిల్లీ

**సంసాద్ ఘెరావ్‌కు బయలుదేరిన మహేశ్వరం కాంగ్రెసు నాయకులు**



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 19); యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం నేడు యువజన కాంగ్రెస్ తలపెట్టిన చలో ఢిల్లీ సంసాద్ ఘెరావ్‌యాత్రకు పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని కి శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీ జంతర్ మంతర్ కు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీ కాంత రెడ్డి, బడంగ్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురింత నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు గుడుపల్లి పెంటా రెడ్డి, యువజన కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తోపాటు పలువురు నేతలు ఢిల్లీ కి బయలుదేరారు.

# ముస్లింవాద కథలకు ఎం.డి బషీర్‌కు డాక్టరేట్



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) : రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బషీర్ తెలంగాణకు ముస్లిం వాద కథలకు గాను డాక్టరేట్ అందుకున్నాడు. ముస్లింవాద వాద వస్తు శిల్ప, వైవిధ్యం అంశంపై ఉస్మానియా ప్రాచ్య కళాశాల విభాగం డీన్ పర్యవేక్షకులు డాక్టర్ సిల్మా నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ముస్లింల ఆర్థిక, సామాజిక, రాజకీయ, పేదరికం తదితర ముస్లిం వాదాన్ని బలపరిచే కథల పరిశోధనకి డాక్టరేట్ లభించినట్లు బషీర్ పేర్కొన్నారు. ఈ పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ కాశీం, రాజారత్నం, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు అయూబ్, మృణాళిని సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం పాఠశాలలో డాక్టరేట్ అందుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# యాసంగి రైతుబంధు నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**★రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 15రోజులు కావస్తున్న తరుణంలో రైతులకు వెంటనే రైతుబంధు విడుదల చేయాలి ★ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలుచేసేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవచూపాలి : బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): యాసంగి పంటల సాగు ఆరంభమైన ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతులకు పంటల పెట్టుబడి సాయం కింద రైతుబంధును ఎన్నికలకు రెండురోజుల ముందు ఇవ్వజూసినప్పటికి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ అందుకు అంగీకరించకపోవడంతో రైతుబంధు ఆగిపోయిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 15రోజులు కావస్తున్నా గతంలో మాదిరిగా ఎకరాకు 5వేల రూపాయల చొప్పున రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమియ్యడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామిల్లో భాగంగా 6 గ్యారెంటీలను తక్షణమే అమలుచేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. అదే విధంగా రైతు భరోసా కింద ఎకరాకు 15వేల పంటల పెట్టుబడి సాయాన్ని, కౌలు రైతులకు ఇస్తామన్న 12వేల రూపాయల సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనవారందరికి వర్తింపజేసి రైతన్నల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాసుల వెంకటేష్ పేర్కొన్నారు. భారతీయ జనతాపార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందని ఈ సందర్భంగా కాసుల వెంకటేష్ వివరించారు.



# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలి

## అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సమాజంలో దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి మనోధైర్యం ,ఆత్మస్థైర్యం అందరికీ స్ఫూర్తి దాయకమని అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ అన్నారు.మంగళ వారం సంగారెడ్డి పట్టణంలోని డా బి. ఆర్. అంబేడ్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో మహిళా, శిశు , దివ్యాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ అద్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాధించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారన్నారు.



దివ్యాంగులలో మనోస్థైర్యం ఆత్మస్థైర్యం అందరికన్నా ఎక్కువగా ఉంటుందని, ఈ క్రీడా పోటీలలో తమ పూర్తి శక్తి సామర్థ్యాలు ఉపయోగించి గెలవాలని కోరారు.జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో శారీరక వైకల్య సమస్యలను అదిగమించి ఉత్సాహంగా పాల్గోంటున్న వారందరిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం క్రీడా పోటీలను ప్రారంబించారు. దివ్యాంగులకు నిర్వహించిన చెస్,క్యారమ్,వీల్ చైర్స్ రేస్,రన్నింగ్ ,షాట్ పుట్ పోటీలను ఆయన వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి రామచందర్ రావు, డి ఆర్ డి ఏ అదనపు పీడి సూర్యారావు, సిడిపివోలు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు , పి ఈ టి లు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వాలంటీర్లు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

## డిఆర్ఓ నగేష్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి నగేష్ బ్యాంకర్లను కోరారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు ,



జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి ఋణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత, ప్రాధాన్యే తర రంగాలకు సంబంధించి జిల్లాలో రూ.7800 కోట్ల రుణాలు అందించడం లక్ష్యం కాగా, ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు వివిధ బ్యాంకుల ద్వారా రూ.7911.21 కోట్ల రుణాలు అందించినట్లు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా షెడ్యూల్ మేరకు జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీలో అన్ని బ్యాంకులు పాల్గొని బ్యాంకుల ద్వారా అమలవుతున్న ఆయా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ,అర్హులైన వ్యక్తులను పథకాలలో నమోదు చేయలని ఎల్ డి ఎం బ్యాంకర్లకు సూచించారు.అనంతరం నాబార్డ్ కు సంబంధించిన 2024-25 జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం గోపాల్ రెడ్డి, ఆర్ బి ఐ ఎజియం తాన్యా ,నాబార్డ్ డిడిఎం కృష్ణ తేజ, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెప్మా పీడీ గీత, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ ,వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు,ఉద్యాన శాఖ డిడి వెంకటేశ్వర్లు,సంక్షేమ శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తాం


## అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు
## అందోల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



అందోల్ మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యలే ప్రధాన ఎజెండాగా నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం పనిచేస్తుందని నూతనంగా ఎన్నికైన అందోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.రాంబాబు ముదిరాజ అన్నారు. మంగళవారం అందోలు మండలం మాసానిపల్లి శివారులోని ఫాంహౌస్‌లో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబందించి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.భవిష్యత్తులో యూనియన్‌ను బలోపేతం చేయడంతో పాటు అందోల్ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తమ యూనియన్ ఏ రాజకీయ పార్టీకో, యూనియన్‌లకు కొమ్ముకాయదని, న్యాయం దిశగా తమ పయనం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో క్లబ్ ఆద్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి అందోల్ ప్రెస్‌క్లబ్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. అందోలు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం అందోల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అద్యక్షులుగా ఎ.రాంబాబు ముదిరాజ్, గౌరవ అద్యక్షులుగా పి.సంతోష్‌కుమార్, ఉపాద్యాక్షులుగా చంద్రశేఖర(రాజు), చాపల సత్యం, ప్రధాన కార్యదర్శిగా సంజీవ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఉమాశంకర్, మెట్టు రమేశ్, ప్రచార కార్యదర్శిగా ఎ.నర్సింలు, సంయుక్త కార్యదర్శిగా సందీప్‌కుమార్, కోశాధికారిగా జి.సంతోష్‌కుమార్, కార్యదర్శులుగా మహమ్మద్ ఫయాక్, వి.అశోక్, గౌరవ సభ్యులుగా మధు, శ్రీశైలం, గోవర్ధన్, నదరి రమేశ్, షాహీద్, రాజు, శరణ్, ఎం.నాగేష్, శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# 20న టిడిఎస్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 20న ఆదాయపు పన్ను శాఖ టీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని శాఖల డిడిఓ లకు ఆదాయపు పన్ను, టీడీఎస్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 20న ( బుధవారం )ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ల డిడిఓ లకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ డివిజన్ ల డిడిఓ లకు సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టిడీఎస్ నిబంధనలు,ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇట్టి అవగాహన కార్యక్రమానికి పై చూపిన నిర్దేశిత సమయంలో ఆయా డివిజన్ల పరిధిలో గల అన్ని శాఖల డి డి ఓ లు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు.